నూతన కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాకు స్వాగతం పలుకుతున్న అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న షేక్ రిజ్వాన్‌బాషా

కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన షేక్ రిజ్వాన్‌బాషా

స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేశ్ కుమార్

జనగామ రూరల్, ఫిబ్రవరి 24: జనగామ జిల్లా నూతన కలెక్టర్‌గా షేక్ రిజ్వాన్‌బాషా శనివారం బాధ్యతలు స్వీకరించారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఉన్న ఆయనను జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధ్యతలు చేపట్టిన షేక్ రిజ్వాన్‌బాషాకు అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేశ్‌కుమార్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులకందేలా చూస్తానన్నారు. జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటానని, అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుని ముందుకెళ్తానన్నారు. అనంతరం శాఖల వారీగా అధికారులతో సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి అధికారి నిబద్ధతతో పని చేయాలని, సంక్షేమ పథకాల అమలులో చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఆయన ఆదేశించారు.

వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు నూతన కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : చింతగట్టు జాతర నుంచి అమ్మవార్లను తీసుకెళ్తున్న ఆదివాసీ వడ్డెలు

చిల్పూరు : లింగంపల్లిలో సారలమ్మను తరలిస్తున్న పూజారులు

నర్మెట : అమ్మాపురంలో హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న గ్రామస్తులు, భక్తులు

జన దేవతల వన ప్రవేశం

- **నాలుగు రోజులు పూజలందుకున్న సమ్మక్క, సారలమ్మ**
- **భక్తులను ఆశీర్వదించి వనంలోకి చేరిన తల్లులు**

స్టేషన్‌ఘన్‌పూర్ : హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దేవాదాయ శాఖ సిబ్బంది

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 24 : నాలుగు రోజులు భక్తుల పూజలందుకున్న ఆదివాసీ వన దేవతలు శనివారం వన ప్రవేశం చేశారు. నాలుగు రోజుల వేడుకల్లో తొలి రోజు సారలమ్మ, మరుసటి రోజు సమ్మక్క తల్లి గద్దెలపైకి చేరారు. భక్తుల నుంచి బంగారం(బెల్లం), ఒడి బియ్యం స్వీకరించిన అమ్మవార్లు భక్తుల కోర్కెలు నెరవేరేలా దీవించారు. మండలంలోని ఇప్పగూడెం, కోమటిగూడెం, రంగరాయగూడెం, అక్కపల్లిగూడెం గ్రామాల పరిధిలో జరిగిన ఇప్పగూడెం చింతగట్టు జాతరకు సుమారు లక్షకుపైగా భక్తులు తరలివచ్చి వన దేవతలను దర్శించుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా అధికారులు సమన్వయంతో పనిచేశారు. గత జాతరకు సుమారు లక్ష వరకు భక్తులు తరలిరాగా, హుండీ ఆదాయం రూ.4.14లక్షలు సమకూరింది. ఈసారి లక్షకు పైగా భక్తులు హాజరయ్యారు. జాతరలో ఏర్పాటు చేసిన 11 హుండీల ద్వారా రూ. 3,96,533 ఆదాయం లభించిందని చిల్పూరు బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న తెలిపారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతరలో సేవలందించి విజయవంతం చేసిన అధికారులు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

జాతర విజయవంతం..

చల్లా సుధీర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ

మండలంలోని తాటికొండ మల్లన్నగండి వద్ద జరిగిన సమ్మక్క, సారలమ్మ జాతరతో పాటు ఇప్పగూడెం చింతగట్టు జాతరలో భక్తులకు సేవలందించిన ప్రతి ఒక్కరికీ, భక్తులకు వైస్ ఎంపీపీ, తాటికొండ సమ్మక్క జాతర గౌరవాధ్యక్షుడు చల్లా సుధీర్‌రెడ్డి, జాతర చైర్మన్ కోరుకొప్పుల మహేందర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. తాటికొండ సమ్మక్క జాతరకు సుమారు 50వేల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని తెలిపారు. భక్తులకు సౌకర్యాలు కల్పించడంతో విజయవంతమైనట్లు తెలిపారు. చింతగట్టు జాతరలో ఉత్సవ కమిటీ సభ్యులు లింగనబోయిన వెంకటేశ్వర్లు, కుంట మల్లేశం, మందపురం భాష, శిరీష్‌రెడ్డి, కోయ పూజారి వెంకటేశ్వర్లు , జాతర కమిటీ మాజీ చైర్మన్ మందపురం ఎల్లగౌడ్, మునిగల రమేశ్, పల్లె రవి, కత్తుల కట్టయ్య, మంద రాజు, సట్ల సురేశ్, సీఎఫ్‌వో ఎస్ మోహన్‌బాబు, పాలకుర్తి ఆలయ సూపరింటెండెంట్ వెంకటయ్య, సిబ్బంది రమేశ్, అశోక్, ఓంప్రకాశ్, వంశీ, శేఖర్, మల్లి ఖార్జున్ పాల్గొన్నారు. తాటికొండ జాతరలో కోయ పూజారులు ఆధినారాయణ, ప్రవీణ్, విష్ణుతోపాటు కోరుకొప్పుల మధు, నీల చిరంజీవి, ఉమ్మగోని అఖిల్, లారా, మనోజ్, రాజయ్య పాల్గొన్నారు.

అమ్మాపురంలో ముగిసిన జాతర

నర్మెట : అమ్మాపురంలో వ నదేవతల జాతర ముగిసింది. సమ్మక్క, సారలమ్మ తల్లులు నాలుగు రోజులు భక్తులకు దీవెనలిచ్చారు. మొక్కులను చెల్లించుకున్న భక్తులు అమ్మవార్ల ఆశీర్వాదం పొందారు. తల్లులు శనివారం వన ప్రవేశం చేయడంతో జాతర పరిసమాప్తమైంది. రెండేళ్లకోసారి జరిగే జాతరకు ఈ సారి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మ రోవైపు హుండీలను ఉత్సవ కమిటీ బాధ్యులు లెక్కించారు. హుండీ ఆదాయం రూ.40వేలు, కోళ్లు, మేకల రసీదులు, చందాల ద్వారా రూ.1.24లక్షలు సమకూరాయని వెల్లడించారు.

లింగంపల్లిలోని గద్దె నుంచి సమ్మక్కను తీసుకెళ్తున్న పూజారులు

ముగిసిన వనదేవతల జాతర

చిల్పూరు : వనదేవతల జాతర వైభవంగా నాలుగు రోజులు జరిగిన అనంతరం అమ్మవార్లు వన ప్రవేశం చేశారు. మండలంలోని లింగంపల్లి, శ్రీపతిపల్లి, చిల్పూరు, గార్లగడ్డలో సమ్మక్క, సారలమ్మ జాతరలు ఘనంగా జరిగాయి. నాలుగు రోజులు భక్తుల నుంచి పూజలందుకున్న వనదేవతలు శనివారం సాయంత్రం వనాలకు వెళ్లారు. గిరిజన పూజారులతోపాటు ఉత్సవ కమిటీ బాధ్యులు అమ్మవార్లను వనాలకు సాగనంపారు. కార్యక్రమాల్లో లింగంపల్లి జాతర వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, శ్రీపతిపల్లి, చిల్పూరు, గార్లగడ్డతండా జాతర కమిటీల చైర్మన్లు కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, బొల్లం రాజ్‌కుమార్, బానోత్ హుస్సేన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మడేలేశ్వరస్వామి కల్యాణం

బచ్చన్నపేటకు తరలివచ్చిన భక్తజనం

ఆలయంలో కొలువుదీరిన మడేలేశ్వరస్వామి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 24 : రజకుల ఆరాధ్య దైవమైన మడేలేశ్వరస్వామి ఉత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. శనివారం సాయంత్రం నుంచి రాత్రి 12గంటల వరకు స్వామివారికి రజక కుటుంబాలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించాయి. అనంత రం వందలాది మంది భ క్తుల సమక్షంలో కల్యాణం కమనీయంగా జరిగింది. సంఘం అధ్యక్షుడు పెనుబెల్లి వెంకటేశ్వర్లు, సంఘం పెద్దలు మి నలాపు రం చెన్నయ్య, సంఘం కా ర్యదర్శి దేవర కొండ రమేశ్, ఉపాధ్యక్షుడు పోచంపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో ఉత్సవాలు ప్రశాంతంగా జరిగా యి. ఆదివారం తెల్లవారుజామున 4.22 నిమిషాలకు బలిప్రదానం ఉంటుందని వారు వెల్లడించారు. ఉ త్సవాల విజయవంతానికి సహకారం అందించిన సం ఘం సభ్యులకు, ప్రజలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

జ్యూట్ బ్యాగ్స్ పంపిణీ

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 24: మేడారం వెళ్లే భక్తులకు ములుగురోడ్డు నుంచి వెళ్తున్న భక్తులకు జ్యూట్ బ్యాగ్స్‌ను మట్టెవాడ సీఐ తుమ్మ గోపి శనివారం పంపిణీ చేశారు. హనుమకొండకు చెందిన బంటి కీర్తికిరణ్ ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా సమకూర్చిన బ్యాగులను అందజేశారు.

మచ్చుపహాడ్‌లో ఘనంగా బీరప్ప వేడుకలు

నర్మెట, ఫిబ్రవరి 24: మండలంలోని మచ్చుపహాడ్‌లో బీరప్ప వేడుకలను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఇటీవల నిర్మించిన గుడిలో కురుమ సంఘం బాధ్యులు పండుగ చేశారు. బీరప్ప విగ్రహాన్ని పూజించి ధ్యానంలో ఉంచారు. కురుమ సంఘ బాధ్యులు మాట్లాడుతూ వారం రోజుల పాటు వేడుకలు జరుగుతాయని తెలిపారు. శనివారం రాత్రి మైల బోనం, గద్దెబోనం, ఆదివారం లింగాల స్నానం, బియ్యం సుంకు, గంగంకు పోయి లింగాలను గుడికి తెచ్చుట, రాత్రి 8 గంటలకు లగ్నం బోనాల మీద సరుగు ఉంటుందన్నారు. సోమవారం బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవం, మంగళవారం కాశీ రామక్క కథ, బుధవారం రాత్రి గ్యారడి వేషం, నాగవెల్లి, బోనాలు అనంతరం మల్లికార్జునస్వామి సముతుల వాదం కథ ఉంటుందన్నారు. గురువారం బీరప్ప కామరాతి బోగన్న వేషాలు, సల్ల చల్లుట, మార్చి 1వ తేదీన రస్తు పంచుట, రాత్రి బంతి భోజనం కొనసాగుతుందన్నారు.

స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

కామారెడ్డిగూడెం పాఠశాలలో స్వయం పాలన

దేవరుప్పుల, ఫిబ్రవరి 24 : మండలంలోని కామారెడ్డిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్‌ఎంగా వైష్ణవి, డీఈవోగా నిఖిల్, డిప్యూటీ డీఈవోగా దిలీప్, ఎంఈవోగా శ్రీచరణ్ వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీలత, ఉపాధ్యాయులు లక్ష్మణ్‌జీ, రజినీదేవి, రమాదేవి, నిహారిక, చంద్రకళ, కృష్ణ, హరిప్రసాద్ పాల్గొన్నారు.

నేడు అమ్మాపురంలో కరెంట్ సరఫరా నిలిపివేత

నర్మెట, ఫిబ్రవరి 24: మండలంలోని అమ్మాపురంలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ నర్సింహ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 220 కేవీ లైన్ పనుల కారణంగా ఉదయం 9నుంచి సాయంత్రం 5గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న తహసీల్దార్ విశాలాక్షి

పట్టభద్రుల ఓటరు జాబితా విడుదల

బచ్చన్నపేట, ఫిబ్రవరి 24 : మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయంలో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన ఓటరు జాబితాను తహసీల్దార్ విశాలాక్షి విడుదల చేశారు. ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలోని 8, 9 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతుందన్నారు. మండలంలో 1,886 మంది పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకున్నారని వెల్లడించారు. ఆమె వెంట రెవెన్యూ ఉద్యోగులు సుమన్, శ్రీనివాస్ ఉన్నారు.

తలకాయల గుట్టపై కట్టడాలు నిషేధం

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 24 : మండలంలోని పల్లగుట్ట రోడ్‌లోని తలకాయల గుట్టపై ఎలాంటి కట్టడాలు నిర్మించొద్దని తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పల్లగుట్ట రోడ్డులో సర్వే నంబర్ 979లోని తలకాయల గుట్టపై కొంత కాలంగా హిందువులు, క్రైస్తవులు మత ప్రచారానికి సంబంధించిన కట్టడాలు చేపట్టడంతో ఘర్షణలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో సీఆర్‌పీసీ సెక్షన్ 145 ప్రకారం ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుందని, గుట్టపై ఎలాంటి కట్టడాలు చేపట్టడం, ప్రచారం చేయడం నిషేధించినట్లు తెలిపారు. దీనిని ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

జనగామ చౌరస్తాలో పారిశుధ్య కార్మికులతో చెత్తను ఊడుస్తున్న శ్రీనివాస్

పారిశుధ్య కార్మికులపై కేంద్రం వివక్ష

టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

జనగామ రూరల్, ఫిబ్రవరి 24 : స్వచ్ఛభారత్ పేరిట తమకు అనుకూలంగా దేశ వ్యాప్తంగా ప్రచారం చేసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం గ్రామాలు, పట్టణాలు, మున్సిపాలిటీల్లో నిత్యం పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులపై వివక్ష చూపుతున్నదని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రంలోని చౌరస్తాలో పారిశుధ్య కార్మికులతో కలిసి చీపుర్లతో చెత్తను ఊడ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ రంగంలో 90 శాతం మంది దళితులు ఉండడంతో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఉద్యోగ భద్రత లేకున్నా ఏళ్ల తరబడి పని చేస్తున్న వీరిని పర్మినెంట్ చేయాలని వంగపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఇరుగు యాకయ్య, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

వధూవరులకు ఎమ్మెల్యే కడియం ఆశీర్వాదం

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి, ఫిబ్రవరి 24: మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు సింగరేణి శ్రీనివాస్ కుమారుడు రాకేశ్‌రెడ్డి–మౌనిక వివాహానికి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. జనగామలోని సాయిరాం కన్వెన్షన్‌లో శనివారం జరిగిన వివాహ వేడుకల్లో నూతన వధూవరులను కడియం శ్రీహరి ఆశీర్వదించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ సభ్యుడు మారుజోడు రాంబాబు, మాజీ సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి, నాయకులు చెంచు రమేశ్ పాల్గొన్నారు.

రేపు జాబ్ మేళా

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 24: వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 26న ములుగురోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లో ఉన్న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధృవంత్ సొల్యూషన్స్ కంపెనీలకు సంబంధించి హైదరాబాద్, వరంగల్‌లో పనిచేసేందుకు దాదాపు 70మందిని ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. 18ఏళ్ల నుంచి 28ఏళ్ల వయస్సు కలిగి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఆ పై చదివిన అభ్యర్థులు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని సూచించారు. వివరాలకు 8978493699 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

మట్టి తరలిస్తున్న టిప్పర్లు సీజ్

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 24 : మం డలంలోని ఇప్పగూడెం నుంచి అనుమతు లు లేకుండా మట్టి తరలిస్తున్న మూడు టి ప్పర్లను సీజ్ చేసి కేసు నమోదు చేశామని తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు శనివారం ఒ క ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పగూడెం నుంచి మట్టి తరలిస్తున్న టిప్పర్లను స్టేషన్ ఘన్‌పూర్ గాంధీ చౌరస్తా వద్ద చెక్ చేయ గా అనుమతులు లేకపోవడంతో స్వాధీ నం చేసుకున్నామని ఆయన తెలిపారు. డ్రైవర్లు బైరగోని సతీశ్, మోటం శ్రీనివాస్, మోటం రాజశేఖర్‌పై కేసు నమోదు చేయించినట్లు చెప్పారు.

అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న టిప్పర్లు

ఓటు హక్కును వినియోగించుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 24 : అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండేలా తహసీల్దార్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని విద్యాజ్యోతి డిగ్రీ కళాశాలలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, ఆర్డీవో వాసం రామ్మూర్తి ఆదేశాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థి ఓటు హక్కుకు దరఖాస్తు చేయాలని కోరారు. దీనిపై యువజనులు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయకుమార్, ఎలక్షన్ డీటీ రాజేశ్, శిక్షణా నిపుణులు రాజేందర్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 24 : మండలంలోని తాటికొండకు చెందిన బాణాల లక్ష్మి(60) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చల్లా ఉమ దంపతులు శనివారం పరామర్శించారు. కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, నాయకులు ఉమ్మగోని రాజు, బర్మ రాజు, బొంగోని యాదగిరి, మారపాక సోమయ్య, మారపాక ఏలియా, జోజి, అనంతపురం బుచ్చయ్య పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న సుధీర్‌రెడ్డి

అన్నదానంలో పాల్గొన్న భక్తులు

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 24 : మండలంలోని బండనాగారం రామలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. టీటీడీ దేవస్థానాల ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాంరెడ్డి కృష్ణమూర్తి ఆదేశాల మేరకు శ్రీరామదాసు భజనమండలి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా, 30జంటలు వ్రతాలకు హాజరయ్యారు. గణపతిపూజ అనంతరం సత్యనారాయణస్వామి వ్రతాలను కనుల పండువగా కొనసాగించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. శ్రీరామదాసు భజనమండలి తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు సిద్ధేశ్వర్, మండల అధ్యక్షుడు ఆంజనేయులు పాల్గొన్నారు.

పాలకుర్తిలోని సోమేశ్వరస్వామి ఆలయంలో భక్తులు

క్షీరగిరి క్షేతంలో గిరిప్రదక్షిణ

పాలకుర్తి, ఫిబ్రవరి 24 : మండల కేంద్రంలోని స్వయంభూ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం తెల్లవారుజామున భక్తులు గిరిప్రదక్షిణ చేపట్టారు. ప్రతి నెలలో వచ్చే పౌ ర్ణమిని పురస్కరించుకొని క్షీరగిక్షేత్రం చుట్టూ గిరిప్రదక్షిణ నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. స్వామివారి స్వాగతతోరణం నుంచి ఓంకారేశ్వరస్వామి ఆలయం ఘాట్‌రోడ్ వరకు గిరిప్రదక్షిణ కొనసాగించారు. ఈ క్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయంలో స్వామివారికి భక్తి గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, గజ్జి సంతోష్‌కుమార్, సోమేశ్వర్ పాల్గొన్నారు.

క్షేత్ర పాలకుడికి భక్తుల పూజలు

ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

పాలకుర్తి, ఫిబ్రవరి24: మండల కేంద్రంలోని పాటిమీద కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజ నేయస్వామికి శనివారం భక్తులు పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా తమలపాకులతో పూజలు చేశారు. క్షేత్రపాలకుడిని కొలుస్తూ అర్చకులు పంచసూక్తులు మన్యుసక్త పఠనాలతో అభిషేకించారు. తొలుత గణపతి పూజ, పుణ్యాహవచనం చేపట్టారు. అనంతరం పంచామృత అభిషేకం, చందనం, తమలపాకులతో పుష్పాలంకరణ చేశారు. భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

రఘునాథపల్లిలో ఆరు ఇళ్లల్లో చోరీ..

రఘునాథపల్లి ఫిబ్రవరి 24 : మండల కేంద్రంలో ఆరు ఇళ్లల్లో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పర్వత యాదగిరి ఈనెల 21న ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలిసి మేడారంలోని సమ్మక్క, సారమ్మ జాతరకు వెళ్లారు. ఇదే అదనుగా భావించిన గుర్తు తెలియని వ్యక్తులు యాదగిరి ఇంటి తాళం పగులగొట్టారు. ఇంట్లోని బీరువా తెరిచి అందులో దాచిన 25గ్రాముల నక్లెస్, రెండు జతల వెండి పట్టగొలుసులు, జత వెండి కాళ్ల కడియాలను దుండగులు ఎత్తుకెళ్లారు. వీటి విలువ సుమారు రూ.1.74 లక్షలు ఉంటుందని బాధితుడు వివరించారు. ఇదే సమయంలో వరదాటి భాస్కర్, అన్నపురెడ్డి శ్రవణ్‌కుమార్, అన్నపురెడ్డి సతీశ్, అన్నపురెడ్డి రేణుక, అన్నపురెడ్డి యాదమ్మ ఇళ్లలోనూ చోరీలకు పాల్పడ్డారు. కొద్దిపాటి వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను స్థానికులు కోరారు.

విద్యుదాఘాతంతో జేఎల్‌ఎంకు తీవ్రగాయాలు

దేవరుప్పుల, ఫిబ్రవరి 24 : మండలంలోని నీర్మాల సబ్‌స్టేషన్ పరిధిలో నియంత్రికకు మరమ్మతులు చేస్తుండగా జూనియర్ లైన్‌మెన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఏఈ రాజవర్ధన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నీర్మాల సబ్‌స్టేషన్‌లో శనివారం నియంత్రికల మరమ్మతు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై జూనియర్ లైన్‌మెన్ శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఎడమ చేయితోపాటు శరీరం కాలిపోయింది. బాధితుడిని చికిత్స నిమిత్తం జనగామలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్చారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-323107

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును
★ త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899. NT-319957

WANTED
★ Wanted PRO's for Degree and Junior College Admissions (20 years Experience) Cont: 8121554649, 9391660036. NTW-000
★ Urgent Requirement for ICIC, HDFC, AXIS, INDUSIND Bank's Loans. Need Exp. & Fresher Female Tele-Callers, Sal+Inc. etc., Job Location: HNK, Cont: +91 8712312528. NTW-5693
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319443-All

HOUSE FOR SALE
★ Prime Location, Near Water Tank, Nakkalagutta, Hanamkonda 427 Sq.yds. House for Sale, Cont: 9951635544, 8106263785. NTW-323208

B.SC NURSING ADMISSIONS
★ B.Sc, Nursing (Boys & Girls) Admissions are Available 2023-2024, at MEDHA INSTITUTE of Nursing & Diagnostic Sciences, Near Relief Hospital, Paidipally, Warangal. NO EAMCET, NO NEET Only 10+2. Contact (or) Whatsapp: 8801456289 & 7675882992. NTW-0353

PLOT FOR SALE
★ ఈ రోజే ఇల్లు కట్టుకోవచ్చు–కాటేజ్/గెస్ట్‌హౌజ్/కొరకు 1 గజం రూ|| 3000/– మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్) కు 2 కి.మీ., యాదగిరి గుట్టకు 4 కి.మీ., ఇండ్ల మధ్యలో – లిమిటెడ్ ప్లాట్లు A. ప్రవళిక 9581478475 NTW-323017
★ హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

ప్లాట్లు కొనబడును
★ హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522. NT-313886

లీజుకు ఇవ్వబడును
★ నర్సంపేటలోని మల్లంపల్లి మెయిన్‌రోడ్డుకు 5500 Sft. గల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్ లీజుకు ఇవ్వబడును. మాల్స్, షోరూమ్స్, ఆఫీసులకు, బ్యాంకులకు మొదలగు వాటికి లీజుకు ఇవ్వబడును. పూర్తి వివరాలకు సంప్ర: 9346476574. NTW-322986

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.